# ఏసీబీ వలలో మక్తల్ సీఐ

● రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సిఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు




ఏసిబికి చిక్కిన సిఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు

**మక్తల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** ఓ కేసు విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడి నుంచి రూ. 20వేలు లంచం తీసుకుంటూ మక్తల్ సీఐ జి.చంద్రశేఖర్, మరో ఇద్దరు కానిస్టేబుళ్లు ఎసిబికి పట్టుబడ్డారు.ఏసీబీ డిఎస్పి బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. సంధ్య వెంకట్రా ములు అనే వ్యక్తిపై ఇటీవల మక్తల్ సర్కిల్ పరిధిలో ఓ కేసు నమోదైంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న సంధ్య వెంకట్రాములు హైకోర్టు నుంచి మధ్యంతర బెయిల్ తీసుకుని జైలు నుంచి బయటికి వచ్చాడు. కేసుకు సంబంధించిన చార్జి షీటును కోర్టులో దాఖలు చేయవలసిన విషయంలో నిందితుడికి అనుకూలంగా వ్యవహరించేందుకుగాను సిఐ జి.చంద్రశేఖర్ కానిస్టేబుళ్లు నరసింహ, శివారెడ్డి ద్వారా రూ.20 వేలు లంచం డిమాండ్ చేశారు. ఈ క్రమంలో నిందితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా, ముందస్తు ప్రణాళిక ప్రకారం మంగళవారం మక్తల్ పోలీస్ స్టేషన్ ఆవరణలోని సిఐ కార్యాలయంలో కానిస్టేబుల్ నరసింహ రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ దాడుల్లో మక్తల్ సీఐ జి.చంద్రశేఖర్‌తో పాటు కానిస్టేబుళ్లు నరసింహ, శివారెడ్డిల ప్రమేయం ఉండడంతో ముగ్గురిని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేపట్టారు.

# తూముకుంటలో ఈదమ్మ జాతర



జాతరలో షిడే లాగుతున్న భక్తులు

**వీపనగండ్ల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** మండలంలోని తూముకుంట గ్రామంలో ఈదమ్మ జాతర ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి మొక్కులు తీర్చుకోవడానికి ముందుగా షిడే ను భక్తులు లాగి ఘనంగా చేశారు. జాతర నిర్వాహకులు మాజీ సర్పంచ్ మౌలాలి,పలస రామన్ గౌడు, మాజీ ఎంపీటీసీ రాము,సింగిల్ విండో అధ్యక్షుడు రామన్ గౌడు ఆధ్వర్యంలో అమ్మవారి జాతర ఘనంగా నిర్వహించారు. ముందుగా కాలూరి గ్రామ దేవత అయిన ఈదమ్మ ను గతంలో తూముకుంట గ్రామానికి తీసుకువచ్చి ఇక్కడ కొలువైనటువంటి ఈదమ్మ దేవతకు గుడి కట్టించి ఈ గ్రామంలోని గ్రామస్తులు మొక్కులు తీర్చుకునే వారని వారు తెలిపారు. అయితే మొదటగా కాలూరి గ్రామానికి చెందిన ఆడిబిడ్డగా ఈదమ్మను కొలుస్తారు. అయితే ఆ గ్రామం నుండి అమ్మవారికి వడిబియ్యం తీసుకువచ్చి నైవేధ్యం పెట్టిన తర్వాత తూముకుంట గ్రామస్తులు భక్తితో చేసినటువంటి ఫలహారాలు కుంభ నైవేధ్యముతో పూజలు నిర్వహిస్తారని పూజారులు రవి నాగయ్య తెలిపారు.ఈ గ్రామంలో జరిగిన ఈదమ్మ జాతరకు చుట్టుపక్కల పల్లెలోని ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి బోనాలతో నైవేధ్యంపెట్టి అమ్మవారికి కోరికలు మొక్కుబడులు తీర్చుకుంటారు.ఈకార్యక్రమంలోభక్తులు లోడుగురాజు,బోరెల్లిరాజు,పోతు రాజు,విజయ్ పాల్గొన్నారు. జాతర సందర్భంగావీపనగండ్ల ఎస్సై కెరాణిఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

# వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

● నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** రానున్న వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం చౌరస్తా వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో తాగునీరుస్వచ్ఛభారత్ మిషన్ ఉపాధి హామీ కూలీలు యాక్షన్ ప్లాన్ 2025 జల శక్తి అభియాన్ వనమహోత్సవ కార్యక్రమాలపై ఎంపీడీవో ఎంపీవో ఉపాధి హామీ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధిహామీ పనులు కల్పించి కూలీలకు వేసవిలో అండగా నిలవాలన్నారు. ఉపాధి హామీ పనుల యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. జిల్లాలో లేబర్ మొబిలైజేషన్‌ను ఇంప్రూవ్ చేయాలన్నారు.నర్సరీల నిర్వహణపై ప్రత్యేకశ్రద్ధ వహించి ఆయా గ్రామాలలో నర్సరీల ఏర్పాట్లు చర్యలు తీసుకోవాలన్నారు. 11 సంవత్సరాల పాటు నర్సరీల నిర్వహణ జరుగుతున్నా చాలాచోట్ల ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆమె ప్రశ్నించారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి ఎద్దడి లేకుండా అన్ని గ్రామాలలో ముందస్తు చర్యలు చేపట్టాన్నారు.మిషన్ భగీరథ ద్వారా నేటి సరఫరా సక్రమంగా జరగాలని ప్రతి గ్రామంలో క్లోరినేషన్ చేయాలని,వాటర్ ట్యాంకులను శుభ్రంచేయాలని, బ్లీచింగ్ పౌడర్ అందు బాటులో ఉంచాలన్నారు.మోటార్లు మరమ్మత్తులు చేయించినీటి సరఫరాకు ఆటంకం లేకుండా చూసుకోవాలన్నారు.ప్రతి గ్రామంలోపర్యటించి నీటి సరఫరాలో ఆటంకం లేకుండా చూడాలన్నారు. ఎక్కడైనాలీకేజీలుఉంటే మరమ్మతులు చేయించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ మొగులప్ప, డిపిఓ కృష్ణ, మిషన్ భగీరథ ఈ ఈ వెంకట్ రెడ్డి, రంగారావు, హౌసింగ్ పీడీ ఉన్నారు.

# అనర్హులు..92 మంది

◆ కలెక్టర్ ఆదేశాలతో విచారణలో వెలుగులోకి
◆ మౌలాలిగుట్ట డబుల్ ఇండ్ల కేటాయింపుల్లో అక్రమాలు
◆ మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయాల్లో జాబితా
◆ వారం రోజుల్లో అభ్యంతరాలు తెలపాలంటూ తహసీల్దార్ ఆదేశం



మోలాలి గుట్ట వద్ద డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి (ఫైల్)

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:** డబుల్ బెడ్రూంలో ఇండ్లలో జరిగిన అక్రమా లు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. గత ప్రభుత్వ హాయంలో దివిటిపల్లి, వీరన్న పేట, మౌలాలి గుట్ట, క్రిస్టియన్ పల్లి, ఎస్వీఎస్ గుట్ట ఇలాపలు ప్రాంతాల్లో రెండు పడకల గదుల నిర్మాణాలు జరిగాయి.అయితే కొందరు అనర్హులను అర్హులుగా ప్రకటిస్తూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించడం జరిగిందని కలెక్టర్‌కు, మహబూబ్‌నగర్ తహసిల్దార్‌కు పలు దోఫాలుగా ఫిర్యాదులు అందాయి.ఈ క్రమంలో విచారణకు ఆదేశించిన కలెక్టర్ విజయేంద్ర బోయి ఇళ్ల కేటాయింపుపై పూర్తి వివరాలతో నివేదిక అందజేయాలని ఆదేశించారు. మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్, అధికారులు సిబ్బంది ఈ మేరకు విచారణ చేపట్టగా ఏనుగొండ -మిగతా4లో..



సర్వే ను ప్రారంభిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్‌నగర్

వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల/నారాయణపేట

# జడ్చర్లలో 'నక్ష' పైలట్ ప్రాజెక్టు ప్రారంభం

● బి.ఆర్.ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో లాంఛనంగా ప్రారంభించిన కలెక్టర్ విజయేంద్ర బోయి
● ఇల్లు.. భవనాలు, ఇతర నిర్మాణాల పూర్తి విరాలన్నీ జియో స్పేషియల్ సాంకేతికతతో సేకరణ

**మహబూబ్‌నగర్ బ్యూరో/జడ్చర్ల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** పట్టణాల్లో రెవెన్యూ రికార్డులను ఆధునీకరించి పక్కాగా నిర్వహించేందుకు ఇళ్లు, స్థలాల వివాదాలకు చెక్ పెట్టేందుకు నక్ష కార్యక్రమం ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం జడ్చర్ల పట్టణంలో బి.అర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నేషనల్ జియో స్పేషియల్ నాలెడ్జ్ బేస్డ్‌ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్స్ (నక్ష) కార్యక్రమాన్ని జిల్లాకలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో డిజిటల్ ఇండియాల్యాండ్ రికార్డ్స్ మాడర్నైజేషన్ ప్రోగ్రాం (డిఐఎల్ఆర్ ఎంపీ)లో భాగంగా నేషనల్ జియో స్పేషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వేఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్స్ (నక్ష)కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.సర్వే ఆఫ్ ఇండియా,రాష్ట్ర రెవెన్యూ,పురపాలక శాఖల ద్వారా ఈ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా రెండులక్షల వరకు జనాభా ఉన్న 152 మున్సిపాలిటీల్లో పైలట్ ప్రాజెక్టుగా మంగళవారం ప్రారంభం చేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కొడంగల్, జడ్చర్ల పట్టణాలను ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ పట్టణాల్లో ఏడాది పాటు పైలట్ ప్రాజెక్టును అమలు చేసిన తర్వాత వచ్చే ఫలితాల ఆధారంగా మార్పు, చేర్పులు చేస్తారు. ఆనంతరం దశల వారీగా మిగతా పట్టణాల్లో అమలు చేయనున్నట్లు తెలిపారు. లైడార్ సర్వే మాదిరిగా ఇది ఉంటుందని, పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలో ఎంపిక చేసిన మున్సిపాలిటీల్లో ఏడాదిపాటు పూర్తి స్థాయిలో ఈ సర్వే నిర్వహిస్తారని తెలిపారు మున్సిపాలిటిలోని ప్రతి ఇంటిని, ఖాళీ స్థలాలను, నీటి వనరులు ఏరియల్ సర్వే, క్షేత్ర సర్వే నిర్వహించడం జరుగుతుం దని అన్నారు త్రీడీ కెమెరాలతో మ్యాపింగ్ చేస్తారని, ఇందు కోసం మూడు రకాల కెమెరాలను ఉపయోగిస్తారని వెల్లడించారు.సర్వే చేసిన తర్వాతఅభ్యంతరాలు స్వీకరించి నక్ష వెబ్‌సైట్‌లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. పట్టణం నలుదిశలా విస్తరిస్తున్న నేపథ్యంలో గృహ నిర్మాణం,రవాణా,మౌలిక వసతుల,భూ రికార్డులు నవీకరణ,విపత్తుల నిర్వహణ పట్టణ ప్రణాళికల రూపకల్పనకు నక్ష ఉపయోగంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రజలు నక్ష సర్వే కార్యక్రమంలో పాలు పంచుకొని సహకరించగలరని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ ఆస్తుపై గొడవలు ఎక్కువగా ఉంటాయని, నక్ష సర్వేతో వీటికి పరిష్కారం లభిస్తుందని అన్నారు ఇంటి యజమాని పేరు,ఆస్తి పన్ను వివరాలు,ఆస్తి విస్తీర్ణం, సర్వే నంబర్, అనుమతి తీసుకున్న నంబర్, ప్లాన్,నల్లా కనెక్షన్.. అలా సమస్త వివరాలతో సర్వే పూర్తి చేయడం జరుగుతుం దని,సర్వే పూర్తి అయిన తర్వాత కార్డు రూపంలో వివరాలు అందించడం జరుగుతుందని అన్నారు పట్టణంలోని అణువణువు ఇకపై డిజిటల్ రూపంలో నిక్షిప్తం కానునున్నట్లు తెలిపారు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ ఈ సర్వే పూర్తయితే.. ఆస్తిపన్ను మదింపు పారదర్శకంగా జరుగుతుందని, స్థానిక సంస్థల ఆదాయాన్ని పెంచుకోవడానికి వీలవుతుందని వివరించారు. ఆయా ప్రాంతాల్లో పరిస్థితిని బట్టి అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, భవిష్యత్తులో జీఐఎస్ మాస్టర్ ప్లాన్ల రూపకల్పన సులభతరం అవుతుందని అన్నారు.కార్యక్రమంలో డిజిటల్ స్క్రీన్ ద్వారా నక్ష కార్యక్రమాన్ని అవగాహన కలిగించారు. మధ్య ప్రదేశ్‌రాష్ట్రంలోరైసెన్‌లో కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ,రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్,మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్‌లు పాల్గొన్న నక్ష ప్రారంభ కార్యక్రమాన్ని లైవ్‌లో స్క్రీన్ ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, వైస్ చైర్ పర్సన్ పాలాది సారిక, డిటిసిపి అదనపు డైరెక్టర్ రమేష్,సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి.కిషన్ రావు,మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి,తహసిల్దార్ నర్సింగ రావు, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.



సర్వేను ప్రారంభిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

# ప్రభుత్వ పథకాలు సమర్ధవంతంగా అమలు చేయాలి

● గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో పొందిన శిక్షణ అనుభవాన్ని సక్రమంగా ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ కేంద్ర సచివాలయ సేవల సెక్షన్ అధికారులకు సూచించారు. మంగళవారం ఐడీఓసీకాన్ఫరెన్స్ హాల్‌లో ఎంసిఆర్ హెచ్ ఆర్‌డి ఇన్‌స్టిట్యూట్ 139వ స్థాయిడి శిక్షణా కార్యక్రమంలో భాగంగా, కేంద్ర సచివాలయ సేవల సెక్షన్ ఆఫీసర్ల 16 మంది బృందంతో శిక్షణాకార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాల క్రియాశీల అమలుతోనే ప్రజలకు నిజమైన లబ్ధి కలుగుతుందని పేర్కొన్నారు. ప్రతి పథకంలక్ష్యం,ఆచరణ విధానం, క్షేత్రస్థాయిలో దాని ప్రభావాన్ని సరిగ్గా అర్థం చేసుకోవడమే ప్రభుత్వ పాలనలో పారదర్శకతను, సమర్థతను పెంచుతుందని అన్నారు. శిక్షణలో భాగంగా అధికారులు మల్దకల్ మండలంలోని శేషంపల్లి గ్రామం, గద్వాల మండలంలోని కొత్తపల్లి గ్రామం, ధరూర్ మండలంలోని జంపల్లి గ్రామం, కేటీ దొడ్డి మండలంలోని మైలగడ్డ గ్రామం, గద్వాల మున్సిపాలిటీ వంటి ప్రాంతాలను సందర్శించి పథకాల అమలు తీరును పరిశీలించారని, ఆయా పథకాల ప్రభావాన్ని క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాలఆధారంగా అర్థం చేసుకున్నారని వివరించారు. వ్యవసాయం, డి.ఆర్.డి.ఓ, మిషన్ భగీరథ, జెన్కో, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్, స్వచ్ఛ భారత్, చేయూత పింఛన్లు తదితర ప్రభుత్వ పథకాలపై విశ్లేషణ చేపట్టారని తెలిపారు. కలెక్టర్ అధికారులనుతమ అనుభవాలను పంచుకోవాలని తెలిపారు. అధికారులు పథకాల అమలుతీరును దగ్గరగా పరిశీలించడం, క్షేత్రస్థాయిలో ప్రజలకు అవి ఎలా ప్రయోజనకరంగా ఉంటాయో అర్థం చేసుకోవడం చాలా విలువైన అనుభవమైందని అన్నారు. ఈ పర్యటన భవిష్యత్తులో కొత్త విధానాలను అమలు చేయడంలో ఉపయోగపడుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలవుతున్నాయని వారు అభిప్రాయపడినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు కేంద్ర సచివాలయ సేవల సెక్షన్ ఆఫీసర్లు, తదితరలు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యసాధనకై ముందుకు సాగాలి

● విద్యార్థులు బాగా చదివి మంచి ఉద్యోగాలు సాధించాలి
● వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**అమరచింత, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:** విద్యార్థులు తమ లక్ష్య సాధనకై బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి ఉద్యోగాలు సాధించాలని అలాగే మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని వనపర్తి జిల్లా ఎస్పీ, రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలోని శ్రీ మార్కండేయ దేవాలయ ఫంక్షన్ హాల్‌లో ఎంఎస్ ఎంఈ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైబర్ సెక్యూరిటీ అవగాహన కార్యక్రమం విద్యార్థులకు, మహిళలకు అవగాహన కల్పించారు. అలాగే జిల్లా ఎస్పీ, రావుల గిరిధర్ హాలులో కలియ తిరుగుతూ ప్రతి విద్యార్థిని భవిష్యత్తులో ఏ స్థానంలో ఉంటారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లిదండ్రులు పిల్లలను ఒత్తిడి లేకుండా చూసుకోవాలనిపిల్లలకు అనుగుణంగా తల్లిదండ్రులు నడుచుకోవాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. అలాగే విద్యార్థులు క్రమశిక్షణతో పాటు సమాజంలో బాగా చదువుకొని తల్లిదండ్రులకు పేరు సంపాదించాలని ఆయన అన్నారు. ప్రజలు వ్యాపారస్తులు సైబర్ నేరాల బారినపడకుండా బ్యాంకు, ఆన్లైన్ మోసాలు, సోషల్ మీడియా, ఫోన్ కాల్స్, వాట్సాప్ లింకులు పట్ల జాగ్రత్తగా ఉండాలనిఆయన సూచించారు. కొందరు వ్యక్తులు సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వోగం చేస్తూ వ్యక్తిగత సమాచారంతో సైబర్ నేరగాళ్ల నేరాలకు పాల్పడుతున్నారని అటువంటి వారిపట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు.అలాగే సైబర్ నేరాలకు మోసపోయి ఆత్మహత్యలకు పాల్పడకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన వారిని కోరారు. మహిళల పట్ల అసభ్యంగా, హింసిస్తే పోలీసులకుసమాచారం ఇవ్వాలని మహిళలకోసం జిల్లాలో మహిళా ఎస్సైలను, కానిస్టేబుల్ లను ఏర్పాటు చేశామని మహిళలు అధైర్య పడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలనివారికి పోలీసులు అండగా ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎమ్ ఈ సంస్థ సీఈఓ, చిన్నమ్మ, రాజ్ కుమార్, ఎస్సై, సురేష్, సీఈఓ మహంకాళి చంద్రశేఖర్, జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలతో నేరాలు అదుపు

◆ నాగర్‌కర్నూల్ ఎస్పీ గ్రైకాడ్ వైభవ్ రఘునాథ్



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్పీ

**కల్వకుర్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలు అదుపు చేయవచ్చునని నాగర్కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. మంగళవారం చారకొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలు ప్రారంభోత్సవానికి జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ హాజరై మాట్లాడారు. ఒక సీసీ కెమెరా 100మంది పోలీసులతో సమానమన్నారు. మండలంలో వ్యాపారస్తులు, గ్రామస్తులు సహకారాలతో 32 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించిన ఎస్ఐ షంషుద్దీన్‌ని అభినందించారు. సీసీ కెమెరాల వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు, దొంగతనాలు చోటు చేసుకున్నప్పుడు నిందితులను సులభంగా అదుపులోకి తీసుకోవడానికి సహాయపడుతాయన్నారు.గ్రామాల్లో కూడా సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని, శాంతి భద్రత పరిరక్షణ కోసం యువత సహకరించాలన్నారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలను నడుస్తున్నారని, మైనర్లు వాహనాలు నడిపితే ఓనర్లపై, తల్లి దండ్రులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఆటోలలో,ప్రైవేట్ వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించవద్దని, డ్రైవర్లపై, ఓనర్లపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, లేనియెడల చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతకముందు కోదాడ జడ్చర్ల హైవే జూపల్లి నుండి చారకొండ మార్గంలో మూల మలుపులు ఎక్కువగాఉన్నాయని, ప్రమాదాలు చోటు చేసుకోకుండా సూచికలు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని డీఎస్పీ వెంకటేశ్వర్లుకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, కల్వకుర్తి సీఐ నాగార్జున, వెల్దండ సిఐ విష్ణువర్ధన్ రెడ్డి, కల్వకుర్తి, వెల్దండ ఎస్సైలు కృష్ణదేవరా, కురుమూర్తి, మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బలరాం, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండెవెంకటయ్య, వ్యాపారస్తులు ,గ్రామస్తులు ప్రజలు ఉన్నారు.

## వార్త ప్రభావం

# వీపనగండ్ల సామాజిక ఆరోగ్య కేంద్రానికి 108 అంబులెన్స్

● వార్త కథనాలకు స్పందించిన ఎక్సైజ్ శాఖ మంత్రి




వీపనగండ్ల సామాజిక ఆరోగ్య కేంద్రానికి 108 అంబులెన్స్

**వీపనగండ్ల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** ఎట్టకేలకు విభజన మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి 108 అంబులెన్స్ మంగళవారం నాడురావడం జరిగింది. అయితే వనపర్తి జిల్లాకు ఐదు అంబులెన్స్‌లు డిసెంబర్,నవంబర్ నెలలో కేటాయించగా ఒకటి వీపనగండ్ల మండలానికి కేటాయించడం జరిగింది. అది వీపనగండ్ల మండలానికి రాకపోగా తిరిగి మూడు 108 అంబులెన్సులు సంగారెడ్డి జిల్లాకు అధికారులు పంపడం జరిగింది. రెండు అంబులెన్స్ జిల్లాలోని రెండు మండలాలకు పంపడం జరిగింది. ఈ విషయాన్నివార్త పేపర్‌లో వార్త కథనాలు రాయడం జరిగింది. దీనికి వీపనగండ్ల గ్రామస్తులతో పాటు మండల ప్రజలు, కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు కృషి ఫలితంగా వీపనగండ్లకు కేటాయించిన 108 అంబులెన్స్ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇలా వివిధ జిల్లాలకు కేటాయించిన అంబులెన్స్‌లను మండలానికి రెండు పెట్టుకొని మిగతా జిల్లాలకు కేటాయించిన అంబులెన్స్ ఇవ్వకపోవడం వల్ల ఇక్కడి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి అనేకసార్లు తీసుకుపోయిన ఫలితం లేకపోగా ఇటీవల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొల్లాపూర్‌కు వచ్చినటువంటి సందర్భంలో ఆయనతో సమావేశం అయి వీపనగండ్ల సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన అంబులెన్స్ ను ఇతర ప్రాంతాలకు వెళ్లడం జరిగింది. తక్షణమే దాన్ని తీసుకువస్తేనే ప్రజలుమనల్ని ఆదరిస్తారు అని మొర పెట్టుకోవడం వల్ల మంత్రి అధికారుల దృష్టికి తీసుకుపోయి మంత్రి రాజనర్సింహ దృష్టికి తీసుకుపోయి వీపనగండ్లకు ప్రభుత్వం కేటాయించినటువంటి 108 అంబులెన్సును తీసుకురావడం జరిగింది.ఇది వార్త కథనం వార్తల వల్లే వీపనగండ్లకు అంబులెన్స్ రావడం జరిగిందని ప్రజలు ప్రశంసిస్తున్నారు.

## వార్త కథనానికి స్పందన

● డ్రైనేజీ క్లీనింగ్ చేయించిన మున్సిపల్ కమిషనర్

**పెబ్బేరు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని17వ తేదీన వార్త దినపత్రికలో ప్రచురితమైన రోడ్డుపైనే మురుగు నీరు చెత్త కథనానికి స్పందించిన మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి వెంటనే సిబ్బందిని పంపించి డ్రైనేజీ క్లీనింగ్ చేయడం జరిగింది. అనంతరం వార్త ప్రతినిధితో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చెత్తను, ప్లాస్టిక్ కవర్లను, వాటర్ బాటిల్‌లను చెత్త బండ్ల లోనే వేయాలని, మోరీలలో చెత్త వేసిన వారికి జరిమానా విధిస్తామని తెలియజేశారు.అలాగే అవసరంలేని నల్లాలు ఉంటే వాటికి డమ్మీలు వేసుకొని ఉంచాలని రోడ్డుపైకి నీరు వదలరాదని, సకాలంలో ఇంటి పన్నులు నల్ల బిల్లులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని తెలియజేశారు.



చెత్త ఉన్న ఫోటో



నీటుగా చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లిన దృశ్యం

## కొనసాగుతున్న మునిరంగస్వామి జాతర మహోత్సవాలు

◆ నేడు శకటోత్సవాలు (ఎద్దుల బండ్ల ప్రదర్శన)



**భూత్పూర్, ఫిబ్రవరి18, ప్రభాతవార్త:** భూత్పూర్‌లో వెలసిన మహిమాన్విత హరి మాయల మునిరంగస్వామి జాతర మహోత్సవాలు కొన సాగుతున్నాయి.17న సోమవారం స్వామివారి ఆభరణాల ఊరేగింపు నిర్వహించారు.మంగళవారం రాత్రి స్వామివారి రథోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. గ్రామస్తులతో పాటు భక్తులు,ఆలయ కమిటీ సభ్యులు తేరును భక్తిశ్రద్ధలతో లాగి తమ భక్తిప్రపత్తులు చాటారు. కాగా,బుధవారం ఎద్దుల బండ్ల ప్రదర్శన(శకటోత్సవాలు) నిర్వహించనున్నారు.జాతర మహోత్సవం మరో ఐదురోజుల పాటు కొనసాగనుంది.

### కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంటే

## ఉదిత్ రాజ్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలి

● బీఎస్పీ దేవరకద్ర నియోజకవర్గ అసెంబ్లీ ఇంఛార్జ్ జనంపల్లి వినోద్ కుమార్

**కొత్తకోట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంటే, ఉదిత్ రాజ్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని బీఎస్పీ దేవరకద్ర నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ జనంపల్లి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం అయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతిపై కాంగ్రెస్ పార్టీ నేత ఉదిత్ రాజ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. మీడియా సాక్షిగా, మహాభారతాన్ని ప్రస్తావిస్తూ శ్రీకృష్ణుడు మాయావతిని చంపమని ఆదేశించాడని కాంగ్రెస్ పార్టీ లోకసభ ఎంపీ ఉదిత్ రాజ్ చేసిన వ్యాఖ్యలు, సామాజిక విభజనకు దారి తీసేలా ఉన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఒక జాతీయ పార్టీ నేతగా ఉన్న వ్యక్తి సామాజిక న్యాయాన్ని విస్మరించి, బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలైన మహిళ పట్ల అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం మానవీయ విలువలకు, రాజకీయ నీతులకు విరుద్ధమని అన్నారు. ఇది కేవలం మాయావతిపై వ్యక్తిగత దూషణ మాత్రమే కాకుండా,ప్రజాస్వామ్య వ్యవస్థకు, సామాజికసమానత్వానికి ముప్పు కలిగించే ప్రకటనగా అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ నిజంగా సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంటే, ఇలాంటి వ్యాఖ్యలను ఊహించరాని నేరంగా పరిగణించి, పార్టీ హైకమాండ్ తక్షణమే స్పందించి ఉదిత్ రాజ్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని,ఆయన పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో నిజమైన సమానత్వం ఉంటే, పార్టీ సభ్యులనుంచి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు రావడాన్ని ఆమోదించకూడదని, ఈ వివాదాస్పద వ్యాఖ్యలకు బాధ్యుడైన ఉదిత్ రాజ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని జనంపల్లి వినోద్ కుమార్ స్పష్టం చేశారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



అన్నాసాగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయం పాలన నిర్వహించిన విద్యార్థులు

**భూత్పూర్,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం అన్నాసాగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మంగళవారం తమ పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు.విద్యార్థులే ఉపాధ్యాయులై పలువురిని ఆకట్టుకున్నారు.ఉపాధ్యాయులుగా బోధన లో కలిగే సాధక బాధకాలను ఉపాధ్యాయులుగా ఒకరోజు బాధ్యతలు చేపట్టి తెల్సుకున్నట్లు విద్యార్థులు పేర్కొంటున్నారు.కలెక్టర్‌గాశ్రీనివాసులు,అదనపు కలెక్టర్‌గాభవాని,డీఈఓగా శశిందర్‌గౌడ్,ఎంఈఓగా తిరుపతయ్య,స్కూల్‌కాంప్లెక్స్ హెడ్మాస్టర్‌గా చైతన్య,ప్రధానోపాధ్యాయునిగా అజయ్‌లు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలోపాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు,ఉపాధ్యాయులుగుముడాల చక్రవర్తిగౌడ్ ,అన్నెలియోనా జ్యోతి,శారద,ఉష,విజయలక్ష్మి,తహసిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**పెబ్బేరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం వైశాఖపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రోజు విద్యార్థులు ఉపాధ్యాయులుగా స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం గా మేనక ,ఎంఈఓ గా జగన్మోహన్ ,డీఈఓగా రాంచరణ్, జిల్లా కలెక్టర్‌గా బి మీనాక్షి పదవులు చేపట్టి బాధ్యతగా నిర్వహించారని ఉపాధ్యాయులకు పాఠాలు బోధించిన విద్యార్థినిలకు ఫస్ట్ సెకండ్ బహుమతులు అందజేయడం జరిగిందని స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఈ మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో పాఠశాల ఒక కీలకమైన ,మధురమైన విద్యార్థి లో వివిధ రకాల నైపుణ్యాలను వెలికి తీసి సృజనాత్మకతను పెంపొందించే ఒకే ఒక వేదిక పాఠశాలనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున్ ఉపాధ్యాయులు విజయకుమార్, సురేష్, చంద్రశేఖర్, రామచంద్రుడు, జయప్రకాష్, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన అందరికి అవసరం

**గద్వాల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** చట్టాలపై అందరికీ అవగాహన కలిగి ఉండాలని జములమ్మ ఆలయంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా జడ్జి కే.కుశ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ ఉచితంగా న్యాయాన్ని పొందవచ్చుఅన్నారు.కుటుంబ సమస్యలు,ఇతర సమస్యలనుపరిష్కరించుకోవడానికి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థలో పరిష్కరించుకోవాలని అన్నారు. చట్టాలకు సంబంధించి ఏర్పాటు చేసిన న్యాయసేవ శిబిరంలో కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా కక్షిదారులు రాజి కాదగిన కేసులను మార్చి 8న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొని పరిష్కరించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ గంటా కవితా దేవి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ లక్ష్మి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పూజిత పాల్గొన్నారు.

## రామకృష్ణ పరమహంస జయంతి వేడుకలు



**ఆత్మకూరు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో మంగళవారం రోజు సామాజికవేత్త రామకృష్ణ పరమహంస జయంతి వేడుకలను ఆత్మకూరు వివేకానంద సేవా సమితి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని గాంధీ చౌరస్తాలో రామకృష్ణ పరమహంస చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రామకృష్ణ పరమహంస జీవితాన్ని ఆశయంగా తీసుకొని ఆయన ఆశయాలు నెరవేర్చేందుకు నేటి యువత సంసిద్ధంగా ఉండాలని పలు వురు సూచించారు. అనం తరం ఆత్మకూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు. వివేకానంద సేవా సమితి నాయకులు ప్రభాకర్ రావు, దివాన్జీ వెంకట నరసింహా రావు, బాలు,రాజేష్ ,జిందె శ్రీనివాసులు ,మండల సూరి బాలకృష్ణ తదితరులతో పాటుగా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గద్వాల ఆర్టీసీ డిపోలో అలంకార ప్రాయంగా ఫ్యాన్‌లు

### పట్టించుకోని అధికారులు



గద్వాల ఆర్టీసీ డిపోలో తిరగని ఫ్యాన్లు

**గద్వాల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** గద్వాల ఆర్టీసి బస్టాండ్ లో ప్రయానికుల కోసం ఏర్పాటు చేసిన ఫ్యాన్‌లు అలంకారప్రాయంగా మారినాయని, పట్టించుకునే నాథుడే లేడని ప్రయాణికులు మంగళవారం లోకల్ యాప్ ప్రతినిధికి ఫిర్యాదు చేశారు.బస్సుల కోసం ప్రయాణికులు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఎండ తీవ్రతలు ఎక్కువగా ఉన్నాయి. ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన ఫ్యాన్లు అలంకార ప్రాయంగా మారాయి. గద్వాల ఆర్టీసి బస్టాండ్ లో ఫ్యాన్లు తిరగడంలేదు, ఎండకాలం స్టార్ట్ అయింది, ఉక్కపోతకు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### కేసుల పరిష్కారానికి

# జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశం

**జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత**



సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత

**వనపర్తి క్రైమ్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశమని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత పేర్కొన్నారు.మంగళవారం జిల్లా ప్రధాన న్యాయస్థానంలో సమావేశ మందిరంలో మార్చి 8వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ పై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వీ.రజనీతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ మార్చి 8వ తేదీన జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు.పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను, వివాదాలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా కోర్టులకు వెచ్చించే సమయాన్ని ఆదా చేసుకోవడమే కాకుండా, కోర్ట్ ఫీజు కూడా వాపస్ పొందవచ్చు అని చెప్పారు.ఏదైనా కేసు ఒకసారి లోక్ అదాలత్ పరిష్కారం అయ్యిందంటే అదిశాశ్వతంగా పరిష్కారమైనట్లేనని చెప్పారు.లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమవుతున్న కేసుల విషయంలో, రాష్ట్రంలో వనపర్తి జిల్లా స్థానం రాను రాను మెరుగుపడుతోందన్నారు. గత డిసెంబర్ 14వ తేదీన నిర్వహించిన లోక్ అదాలత్‌లో వనపర్తి జిల్లా కోర్టు అత్యధిక కేసులను పరిష్కారం చేసి రాష్ట్రంలో 22వ స్థానంలో నిలిచిందని చెప్పారు. మార్చి 8వ తేదీన జరగబోయే లోక్ అదాలత్‌లో మరిన్ని కేసుల పరిష్కారం ద్వారా వనపర్తి జిల్లా కోర్టు మరింత మెరుగైన స్థానాన్ని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం

◆ సిపిఐ న్యూ డెమోక్రసీ నాయకులు వెంకటేష్, కార్తీక్

◆ ఆరు గ్యారంటీల అమలు కోసం

చలో హైదరాబాద్ వాల్ పోస్టర్ విడుదల



చలో హైదరాబాద్ వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న సిపిఐ న్యూ డెమోక్రసీ నాయకులు

**పెబ్బేరు, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే వంద రోజులలో అమలు చేస్తామని ప్రకటించింది సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు వెంకటేష్, జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ తక్షణమే హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలైనా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది. రైతు భరోసా 15000 ఎకరాకు, మహిళలకు మహాలక్ష్మి పథకం క్రింద ప్రతి మహిళకు నెలకు 2500, వృద్ధాప్య పింఛన్ 4000, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు, కొత్తగా పెళ్లి అయిన వధూ,వరులకు కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం లాంటి అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఈ హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ హామీల అమలుకొరకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీనచలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నిరసన తెలిపిఅధికార కాంగ్రెస్ పార్టీకి కళ్ళు తెరిపించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు ముని,లక్ష్మణ్, తిరుమలేష్, వెంకటన్న, రమేష్, మునెప్ప, శ్రీను, నర్సింలు ,సవరణ రమేషు, భీమేష్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మెడారం జాతరను తలపిస్తున్న జమ్ములమ్మ జాతర



జమ్ములమ్మ జాతరకు తరలి వచ్చిన వెలది మంది భక్తులు

**గద్వాల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లాలోని జమలమ్మ జాతర మేడారం జాతర తలపిస్తుంది. ప్రతి మంగళ వారం జాతరకు వేలాదిమంది భక్తులు వివిధ రాష్ట్రాల నుంచి తరలివస్తున్నారు. జాతర ప్రారంభ రోజైనా మంగళవారము పౌర్ణమి నాడు సుమారు 2లక్షల పైగా భక్తులు తరలివచ్చారు. జాతర రెండో మంగళవారం సుమారు 50 వేల మంది ఐదు రాష్ట్రాల నుండి తరలివచ్చినట్లు ఆలయఅధికారులు తెలిపారు.జాతర రెండవ మంగళ వారము శ్రీ జమ్ములమ్మ అమ్మవారి దర్శనానికి భక్తులు భారీ ఎత్తున బారులు తీరినారు. తెలంగాణ రాష్ట్రం లోని 33 జిల్లాలతో పాటుసరిహద్దు రాష్ట్రాలైనఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ మొక్కులు చెల్లించుకున్నారు. కర్ణాటక లోని రాయచూరు, కొప్పల్, హుబ్లీ, బళ్లారి, బీదర్, యాదగిరి, గుల్బర్గా జిల్లా నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మ వారిని దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా బొంబాయి, పూణే, నాందేడ్, ఔరాంగాబాద్ నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.సుమారు 50 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు వేల సంఖ్యలో వస్తున్నందున కొత్త హౌసింగ్ బోర్డు జంక్షన్ నుండి సివన్జి ఫంక్షన్ హాల్ వరకు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయాలనిభక్తులు, సినియర్ సిటీజన్ ఫోరమ్ కన్వీనర్ మోహన్ రావు, సభ్యులు అచ్చన్నగౌడ్, రిటైర్డ్ ఎమ్మార్ఓ బాలకిషన్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ డాక్టర్ రఘునాథ్ రెడ్డి, సీడ్ ఆర్గనైజర్ బిజ్వారంశ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్టనాయకులు హన్మంతు నాయుడు,మాజీ జడ్పిటీసి శామల, ఆటో మాక్బుల్, బీఆర్ఎస్ నాయకులు అతీక్ ఉర్ రహమాన్, యూనుస్ తదితరులు డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇండ్లకి భూమి పూజ



ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** తాడూరు మండలం గుట్టలపల్లి గ్రామంలోఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తా అని ఇవ్వకుండా మాయమాటలు చెప్పి కాలయాపన చేసిప్రజలను మోసం చేసిందన్నారు.కానీ మన ప్రజా ప్రభుత్వంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల ఇస్తున్నామన్నారు. తాడూర్ మండలంలో మొదటగా గుట్టలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకి భూమి పూజ చేయడం చాలా సంతోషమన్నారు. అనంతరం పొల్మూరు గ్రామంలో 5లక్షల రూపాయలతో మంజూరైన నిధులతో సీసీ రోడ్డుకి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో వల్లభ్ రెడ్డి గారు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కార్యాలయంలో వైద్య శిబిరం విజయవంతం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రఘుపతిపేట ఆద్వర్యంలో కల్వకుర్తి మున్సిపాలిటి కార్యాలయంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో టిబి ముక్తభారత్ అభియాన్ వంద రోజుల శిబిరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రఘుపతిపేట ఆధ్వర్యంలో మున్సిపల్‌లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఇందులో సానిటేషన్ వర్కర్స్‌కు, మున్సిపాలిటీ సిబ్బందికి మెడికల్ చెక్ అప్,టిబి ఎక్సరే, బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు.ఇందులో భాగంగా కల్వకుర్తి ఐసిటిసి కౌన్సిలర్ ఎం.లింగయ్య, హెచ్ఐవి క్యాంపు స్క్రీనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి డిప్యూటీ డిఎంహెచ్ఓం డాక్టర్.భీమానాయక్ మున్సిపాలిటి వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారికి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు, తగు జాగ్రత్తలు సూచనలు సలహాలు ఇచ్చారు. విహెచ్ ఓం.శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫీసర్ పర్వతాలు, మున్సిపాలిటీ కమిషనర్ మహ్మద్ షేక్, సూపర్‌వైసర్‌లు ప్రమోద్‌కుమార్, వెంకటేష్‌లు, ఎస్‌టిఎస్ శరత్,ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్స్, టిఎన్ జియో,ఎంఆర్ డిఎస్ఓఆర్ డబ్ల్యూవాణి,పీర్ ఎడ్యుకేటర్స్ విజయలక్ష్మి,చెన్నమ్మ,మున్సిపాలిటి సిబ్బంది పాల్గొన్నారు.



వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

## ఇరువురి పై దాడి 30 పందుల అపహరణ



సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు

**ఆత్మకూరు ఫిబ్రవరి18 ప్రభాతవార్త:** సంఘటన స్థలాన్ని సందర్శించిన మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూర్ పట్టణ సమీపంలోని పరమేశ్వర స్వామి చెరువు వద్ద నిర్మించినటువంటి బ్రిడ్జి ఆవరణలో గత రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆత్మకూర్‌కి చెందిన ఇరువురిపై దాడి చేసి 30 పందులను అపహరించుకు వెళ్ళినట్లుగా ఆత్మకూరు ఎస్సై నరేందర్ విలేకరులకు తెలిపారు. ఆత్మకూరు పట్టణానికి చెందిన ఎరుకలి చెన్నయ్య ,రాములు బ్రిడ్జి ఆవరణలో ఏర్పాటు చేసుకున్నటువంటి గుడిసెలో పందులను పెంచి పోషించుకుంటుండగా సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఇరువురి పై దాడి చేసి 30 పందులను అపహరించుకొని నంబర్ ప్లేట్ లేని బొలెరో వాహనంలో తీసుకెళ్లినట్లుగా ఆయన తెలిపారు.ఈ మేరకు బాధితులు చెన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై తెలిపారు.అంతేకాకుండా గుర్తు తెలియని వ్యక్తులు ఆత్మకూరుకు చెందిన వారిపై దాడి చేయడమే కాకుండా 30పందులను అపహరించుకొని వెళ్లిన విషయం ఉన్నతాధికారులకు నివేదించడంతో మంగళవారం మధ్యాహ్నం వనపర్తి డిఎస్పివెంకటేశ్వర్లు సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి త్వరలోనే కేసులు చేదించినట్లుగా డిఎస్పీ వెంకటేశ్వర్లు విలేకరులకు తెలిపారు.

## తిక్క వీరేశ్వర స్వామిని దర్శించికున్న ఎఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్



**అయిజ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** పట్టణ కేంద్రంలో వెలసిన శ్రీ శ్రీ తిక్క వీరేశ్వర స్వామి జాతర సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మంగళవారం స్వామి వారినిదర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ, మండల ప్రజలు ఆ స్వామి వారి కృపతో సుభిక్షంగా వుండాలని ఆకాంక్షించారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు అందజేశారు. ఆయన వెంట అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప ,ఓబీసీ కార్యదర్శి షేక్షావలి ఆచారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జయన్న, కాంగ్రెస్ నాయకులు మేకల నాగిరెడ్డి ,ఆర్ శ్రీధర్, మధు కుమార్ తదితర నాయకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిరంతర శ్రమ విజయాలకు నాంది



క్రీడల్లో రాణించిన విద్యార్థులతో అధ్యాపక బృందం

**బిజినేపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** విద్యార్థులు విద్యా,క్రీడలు రెండింటిలో శ్రమించడం ద్వారా ప్రావీణ్యం సాధించడంతో పాటు జీవితంలో విజయాలను పొందవచ్చునని వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏడిఆర్ డా. సిసుధాకర్ అన్నారు. ప్రొ॥ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్శిటీ అంతర్ రాష్ట్ర పాలిటెక్నిక్ ఆటలు, క్రీడలు, సాంస్కృతిక సాహిత్య పోటీల్లో పాలెం పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. టేబుల్ టెన్నిస్,వ్యాస రచనలో మొదటి బహుమతి. వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, డిస్కస్‌త్రో,లాంగ్ జంప్‌లో ద్వితీయ బహుమతి, జావెలిన్ త్రో,100 మీటర్ల పరుగుపందెంలో బాలికల విభాగంలో తృతీయ బహుమతి సాధించిన విద్యార్థులను అభినందించారు.ఈక్రీడపోటీలు పోటీలు సిద్దిపేటజిల్లా వ్యవసాయ పాలిటెక్నిక్ తోర్నాలలో ఈనెల ఫిబ్రవరి 13నుండి15వరకు నిర్వహించినట్లు తెలిపారు.బహుమతులు సాధించిన విద్యా ర్థులను మంగళవారంకళాశాల అధ్యాపకబృందం అభినందించి ప్రోత్సహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె కళ్యాణి, ఓఐఎస్ఏ డా. కె.శ్రీధర్,ఫిజికల్ డైరెక్టర్ బాల్‌రాజ్ యాదవ్,టీచింగ్ అసోసియేట్‌లు అభిలాష్‌రెడ్డి, జి. పార్వతి పాల్గొన్నారు.

## క్రీడాకారులకు పండ్ల పంపిణీ

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** ఈనెల 25 నుంచి జరగనున్న 34వ సబ్‌జూనియర్ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు వెల్టూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వారికి క్యాంపు నిర్వహించడం జరిగింది. గ్రామస్తుల సహకారంతో క్రీడాకారులకుఎలాంటి ఇబ్బందులకు రాకుండా గ్రామస్తులు సహకారం అందిస్తున్నారు.అందులో భాగంగా మంగళవారం గ్రామపంచాయతీ సిబ్బంది క్రీడాకారులకు పండ్లను పంపిణీ చేశారు.జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రమేష్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు ఈనెల 25 వరకు వెల్టూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వారికి శిక్షణ అందజేస్తూ క్రీడాకారులకు నైపుణ్యం మెలకువలపైఅవగాహన కల్పిస్తున్నారు.గ్రామస్తుల సహకారంతో క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా సహకారాన్ని అందిస్తున్నారని క్యాంప్ ఇన్చార్జి జిల్లా కబడ్డీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రమేష్ పేర్కొన్నారు. క్రీడాకారులకు గ్రామస్తుల అందిస్తున్న సహకారం మరువలేమన్నారు. పండ్లను పంపిణీ చేసిన వారిలో పంచాయతీ సిబ్బందిలాలు గౌడ్, సైదులుగౌడ్, గుద్దటి సైదులు,నాగార్జున, ఇమ్మడి బాలస్వామి, నిరంజన్,ఖాదర్, పంచాయతీ కార్యదర్శి ఉమా శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్, గుద్దటి బాలరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## శివ స్వాములకు అన్నప్రసాద పంపిణీ

**బిజినపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని కాలినడకన శ్రీశైలంక్షేత్రానికి వెళ్తున్న పాదాచారులకు, శివదీక్ష స్వాములకు, భక్తులకు, మంగళవారం అల్పాహారం,అన్న ప్రసాదం, పండ్లు,ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. పాలెం శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో గౌతపురం శ్రీ విజయ లక్ష్మినరసింహస్వామి ఆలయ పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీ హరి బాలానంద దాసు ఆధ్వర్యంలో కొండాపూర్ మాజీ ఉపసర్పంచ్ అజిలాపూర్ చెన్నయ్య, సభ్యులు కే.శ్రీను తెలిపారు.ఈ కార్యక్రమంలో నవాబ్ పెట్ మండల వాసులు శ్రీను,శేఖర్,కుమార్,అజర్,సత్యం,బాలయ్య, లక్ష్మయ్య, రఘువీర్,స్వామివారి సేవకులు జగదీష్ పాల్గొన్నారు. మంగనూరు గ్రామానికి చెందిన చైతన్య యువజన సంఘం రెండు రోజులుగా ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం అన్న ప్రసాదం, సాయంత్రం పండ్ల పంపిణీ చేస్తున్నట్లు చైతన్య యోజన కమిటీ సభ్యులు పిట్టల భీమయ్య బాలరాజ్, తిరుమల్ ,అశోక్ హాజీ, కృష్ణా, నరేష్, రవి,యాదయ్య తెలిపారు.లట్టుపల్లి వైద్యాధికారులు డా. టి.ప్రసన్న, బి.నారాయణస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్నిఏర్పాటు చేసిశివస్వాములకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఆరోగ్య సిబ్బంది బలమని,జ్యోతి, శారద, కృష్ణవేణి, నాగమ్మ,అనిత పాల్గొన్నారు.

## విద్యా నిధికి ఒకరోజు వేతనం



ఒకరోజు వేతనం చెక్కు అందజేస్తున్న అధ్యాపకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ విద్యానిధికి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, మహబూబ్‌నగర్ అధ్యాపకులు, సిబ్బంది(26) తమ ఒకరోజు వేతనం రూ. 57047.00చెక్కును మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌ను కలెక్టర్ కార్యాలయంలో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా విద్యానిధికి ఒకరోజు తమ వేతనాన్ని ఇచ్చిన ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల సిబ్బందిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ భగవంతచారి ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్,కళాశాలసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

**కృష్ణ, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం సగర యువ జన సంఘం ఆధ్వర్యంలో కున్సీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్ సమక్షంలో దాదాపుగా 100మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణి చేశారు. అనంతరం సగర యువజన సంఘం అధ్యక్షులు మార్క సురేష్ మాట్లాడుతూ రాష్ట్రం లోని ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బ్యాగులను పంపిణి చేస్తున్నామని అందులో భాగంగా మన విద్యార్థులకు ఇవ్వడం జరిగిందని విద్యార్థులకు నాణ్యమైన విద్య ప్రభుత్వ బడిలోనే ఉంటుందని అందరు చక్కగా చదువుకోవాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపి అధ్యక్షులు మార్క సురేష్ సగర గారిని పాఠశాల తరపున సన్మానించారు.ఈకార్యక్రమంలో సగర సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, రాష్ట్ర కోశాధికారి సాయి గణేష్ సగర, సెక్రటరీ మన్నే మంకుశ సగర, శ్యామ్ సగర, హన్మంతు సగర రమేష్ సగర,నాయకులు ఆనంద్‌గౌడ్, కట్ట సురేష్ ,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోషి, ఉపాధ్యాయులు పద్మలత, అనిత, అమృత, రమేష్, నరేందర్, శరణబసవ, ప్రియాంక సుప్రజ, చంద్రకళ, విద్యార్థులు పాల్గొన్నారు.



## జిల్లా అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన కొండ


నామినేషన్ వేస్తున్న కొండయ్య

**మక్తల్ టౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** నారాయణపేట బిజెపి జిల్లా అధ్యక్ష పదవి కోసం మక్తల్ పట్టణానికి చెందిన బి. కొండయ్య నారాయణపేట జిల్లా కేంద్రంలో నామినేషన్ స్వీకరణ అధికారి కట్ట సుధాకర్‌రెడ్డికి మంగళవారం నామినేషన్ పత్రాలుదాఖలు చేశారు. పేట బిజెపి అధ్యక్ష పదవి కోసం నామినేషన్ వేసిన కొండయ్య బిజెపిలో ఎన్నో ఏళ్ల నుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు,మక్తల్ ఎంపీపీగా పనిచేశారు. జెడ్పిటిసి మెంబర్‌గా మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేశారు. మక్తల్ నియోజకవర్గంలో పార్టీ పటిష్టత కోసం ఎనలేని కృషిచేసి మొదటిసారి మక్తల్ మున్సిపల్ చైర్మన్ స్థానం కైవసం చేసుకోవడంలో సఫలీకృతమై అధిష్టానం మెప్పు పొందారు. మక్తల్ నియోజకవర్గంలో 18 ఎంపీటీసీ స్థానాలు 25 మంది సర్పంచులు 15 మంది సింగల్ విండో డైరెక్టర్లు అనేక మంది ఉపసర్పంచ్‌లు గెలవడం కోసం నిరంతరం శ్రమించిన కొండయ్యకు పార్టీ జిల్లా అధ్యక్షునిగా అవకాశం ఇస్తే పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని కొండయ్య విలేకరులకు తెలిపారు. భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బి.కొండయ్య ప్రస్తుతం కొనసా గుతున్నారు. వెనుకబడిన మక్తల్ నియోజకవర్గ అభివృద్ధికి ఎన్నో పోరాటాలు చేసి పార్టీ బలోపే తానికి కృషి చేస్తూ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ముందుకు వస్తున్న తమ నేతకు జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని బిజెపి నాయకులు కార్యకర్తలు కోరుతున్నారు. కొండయ్య సేవలను బిజెపి అధిష్టానం గుర్తించి నారాయణపేట జిల్లా అధ్యక్షులు పదవికి అన్ని అర్హతలు ఉన్నా తమ నాయకుడిని ఎన్నుకుంటే నారాయణపేట జిల్లాలో పార్టీకి వన్నె తీసుకువస్తారని పలువురు పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు.

## గ్యాస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గోడ పత్రిక విడుదల


మాజీ ఎంపీపీ రామనాథం చేతుల మీదుగా గోడ పత్రిక విడుదల చేస్తున్న దృశ్యం

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** తెలంగాణ కుకింగ్ గ్యాస్ వర్కర్స్ యూనియన్ 5 వ మహాసభ విజయవంతం చేయాలని మంగళవారం అచ్చంపేట పట్టణంలో గోడ పత్రిక విడుదల చేశారు. ఈనెల 23 న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే మహాసభను విజయవంతం చేయాలని గోడ పత్రికను డా.బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు, అచ్చంపేట మాజీ ఎంపీపీ రామనాథంల చేతుల మీదుగా గోడ పత్రికను విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ అనేక సమస్యలతో సతమతమ వుతున్నారని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ డెలివరీ వర్కర్స్ లకు కనీస వేతన చట్టాలను అమలు చేయాలన్నారు. డీలర్లు డెలివరీ వర్కర్స్‌కు కనీస వేతనాలతో పాటు,ఈఎస్ఐ, పీఎఫ్, ఇన్సూరెన్స్ సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని వారి డిమాండ్ చేశారు. కార్మికుల భద్రతకు యజమాన్యాలు ప్రాధాన్యత ఇవ్వాలని మాజీ ఎంపీపీ రామనాథం డిమాండ్ చేశారు. కుకింగ్ గ్యాస్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, వారాంతపు పండుగ సెలవు లు తప్పనిసరి ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పిఎఫ్ సౌలభ్యం కల్పించడంతోపాటు రూ. 5 లక్షల ఆరోగ్య బీమా,రూ.50 లక్షల ప్రమాద బీమా కల్పించాలని వారు కోరారు. కార్మికులకు ఆటో రిక్షాలు ఏజెన్సీఇప్పించి వాటి నిర్వహణ బాధ్యత తీసుకోవాలని డిమాండ్లతో మహాసభలో చర్చించనున్నట్లు వారు పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం, హక్కుల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని 5 వ మహాసభ ను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.గోడ పత్రిక విడుదల చేయన వారిలో యూనియన్‌రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్, సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు, అచ్చంపేట మాజీ ఎంపీపీ రామనాథం, తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు ఘోర శ్యామ సుందర్ గౌడ్, అచ్చంపేట యూనియన్ నాయకులు సోమ్లా నాయక్, మహమ్మద్ ఖలీల్, బావసింగ్,షారుఖ్, మక్బూల్, సుబ్రహ్మణ్యం, శివలాలు,జానీ,రవి, రాజు, రాములు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ స్పెషల్ డ్రైవ్

### అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో ట్రేడ్ లైసెన్స్‌ల కొరకై నేటి నుంచి స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ నేడొక ప్రకటనలో తెలిపారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ తీసుకోకుండా వ్యాపారం చేస్తున్నవారు, ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాల్సిన వారి కోసం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నేటి నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు రూట్ల వారీగా ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని చెప్పారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మున్సిపాలిటీ సిబ్బంది దుకాణాల వద్దకు వచ్చినప్పుడు వ్యాపారులు సహకరించి ట్రేడ్ లైసెన్స్ సేవలను పొందవచ్చని అదనపు కలెక్టర్ తెలిపారు.

## రేణుక ఎల్లమ్మ ఉత్సవాలకు రావాలని అచ్చంపేట ఎమ్మెల్యేకు ఆహ్వానం

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** మండలంలోని వెల్టూరు గ్రామంలో ఈనెల 21 నుంచి రేణుక ఎల్లమ్మ తల్లి బ్రహ్మోత్సవాలకు అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ హాజరుకావాలని మంగళవారం ఉత్సాహ కమిటీ సభ్యులు కోరారు. 25న అమ్మవారి కళ్యాణానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని వారు కోరారు. రేణుక ఎల్లమ్మ ఉత్సాహ కమిటీ సభ్యులు అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణను ఆహ్వానిస్తూ శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఆహ్వానించిన వారిలో గుద్దటి నరసయ్య, బాల చంద్రయ్య, చిట్టి గోరి గోపాల్, ఉప్పరి నిరంజన్, గొర్రెలక్ష్మయ్య, గుద్దటి బాలరాజు, కాటమయ్య, శ్రీను, వెంకటయ్య, దర్గయ్య, బాలయ్య, మల్లేష్, అంజి, బాలయ్య, రాంబాబు, రాజు తదితరులున్నారు.

## సమీకృత మార్కెట్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే


మండల కేంద్రంలో వ్యాపార సముదాయాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

**ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సమీకృత కూరగాయల మార్కెట్‌ను మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ గ్రామాలతో పాటు సమానంగా ఈ మండలంలో గిరిజన తండాలు ఉన్నాయని మూసాపేట పెద్దమందడి, బిజినపల్లి ,భూత్పూర్ ,మండలాలతో పాటు వనపర్తి జిల్లా మహబూబ్‌నగర్ జిల్లాకు ఈ మండల కేంద్రం మధ్యలో ఉండి అన్ని రకాల వ్యాపారాలకు అనుకూలంగా ఉందని చెప్పారు. తొందరలోనే ఈ మార్కెట్‌ను వినియోగంలోకి తీసుకురావడానికి కృషి చేస్తానని చెప్పారు. ఘణపురం మండల కేంద్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడానికి తన వంతు సహకారం చేస్తామన్నారు. ఎమ్మెల్యే వెంబడి మాజీ ఎంపీపీ యమ వెంకటయ్య, మామిడి మాడ వెంకట్రావు, మాజీ జెడ్పిటిసి సోలిపూర్ రవీందర్ రెడ్డి, ఆగారం ప్రకాష్, సాయి చరణ్‌రెడ్డి, నవీన్ కుమార్‌రెడ్డి, లక్ష్మారెడ్డి పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## సీడ్ రైతులకు న్యాయం చేయాలని వినతి

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ నాగర్ కర్నూల్ జిల్లా రైతులను ఆదుకోవాలని మంగళవారం సీడ్ రైతులు కార్పొరేషన్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. 202526 సంవత్సరానికి గాను కె 6 సీడ్ సాగు చేసుకున్న రైతులకు తెగుళ్ళు, వైరస్ సోకి దిగుబడి అధికంగా రాకపోవడం పల్లి రైతులను ఆదుకోవాలని కోరారు. ఎన్ని మందులు పిచికారి చేసినా ఉపయోగం లేకుండా పోయిందని దిగుబడి తక్కువ రావడంతో తో పాటు నాణ్యత లేకపోవడంతో తూకం 35 నుంచి 25 వరకు సడలించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సీడ్ అధికారులకు వినతి పత్రం అందజేసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, రైతులు గోపిరెడ్డి వెంకట్ రెడ్డి,డొంక వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలను త్వరగా ప్రారంభించాలి

### ■ ప్రతి మండలంలో ఇందిరమ్మ గృహం నమూనా కట్టాలి : రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి గౌతమ్

**గద్వాల, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:** ఇందిరమ్మ నమూనా గృహాలను ప్రతి మండలానికి ఒకటి చొప్పున మార్చ్ మాసాంతం వరకు నిర్మించాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పి గౌతమ్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళ వారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాలులో ఇందిరమ్మ ఫేజ్ 1 ఇండ్లు, డబుల్ బెడ్‌రూం నిర్మాణ పనులపురోగతిపై జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసిన ప్రభుత్వం, ఇందిరమ్మ మోడల్ గృహాలను అత్యాధునిక సాంకేతికతతో, నాణ్య తా ప్రమాణాలను పాటిస్తూ, లబ్ధిదారులకు ఆదర్శంగా నిలిచే విధంగా నిర్మించి, వీలైనంత త్వరగాపూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులు నిర్మించుకునే ఇళ్ల నిర్మాణ పు పనులను పర్యవేక్షించాలనీ, అలాగే అర్హత లేకపోయినా ఆర్‌సీసీ రూఫ్ ఉన్న ఇళ్లను అర్హత జాబితానుండి తొలగించాలని ఎంపీడీఓకు ఆదేశించారు. పంచాయతీ సెక్రటరీ ద్వారా ఆ వివరాలను యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ


గద్వాలలో ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ సంతోష్‌తో కలిసి పరిశీలిస్తున్న హౌసింగ్ ఎండి గౌతమ్

పనులను వెంటనే చేపట్టే విధంగా చూడాలని, నిర్మాణ పనులకు స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేసి అవసరమైన మెటీరియల్ కొరత లేకుండా అందించే విధంగా చూడాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికిసూచించారు. లబ్ధిదారుల కాలి స్థలాన్ని, బేస్మెంట్ వరకు నిర్మాణ పనులు ఫోటోలను గ్రామ కార్యదర్శులు ఎప్పటికప్పుడు తీసి అప్లోడ్ చేయాలన్నారు.ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్‌కు సంబంధించిన చెల్లింపులు, అవసరమైన నిధుల వివరాలను సంబంధిత అధికారులతో అడిగితెలుసు కున్నారు.అంతకముందు దౌదర్‌పల్లి సమీపంలో నిర్మిస్తున్న రెండు పడక గదుల ఇండ్లను క్షేత్ర స్థాయిలో సందర్శించి, లేఅవుట్ మ్యాప్, ప్రదేశ వివరాలు, నిర్మాణ పత్రాలు పరిశీలించారు. ఇండ్ల పనులను పరిశీలించి, పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసు కున్నారు. ప్రాథమిక వసతులైన నీటి సరఫరా, విద్యుత్ కనెక్షన్లు, డ్రైనేజ్ వ్యవస్థ,సెప్టిక్ ట్యాంకులు, పరిసరాలశుభ్రత, వీధి దీపాలు, సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మినారాయణ, నర్సింగరావు, గృహ నిర్మాణశాఖ చీఫ్ ఇంజనీర్ చైతన్య, ఎస్.ఈ. భాస్కర్ రెడ్డి, ప్రాజెక్ట్ డైరెక్టర్ భాస్కర్, గద్వాల తహశీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ దశరథ్, విద్యుత్ శాఖఎస్.ఈ. తిరుపతిరావు, పంచాయతీ రాజ్ ఈ.ఈ. రామ్‌చందర్,మిషన్‌భగీరథఈఈశ్రీధర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

■ డీజే సంస్కృతి మానుకొండి సంప్రదాయ నృత్యకలను ప్రోత్సహించండి

■ జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి క్రైమ్, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:** మంగళ వారం రోజు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వనపర్తి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో చత్రపతి శివాజీ శోభాయాత్ర నిర్వహణపై హిందూ వాహిని కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భిన్నత్వం లో ఏకత్వంగా భారతదేశం విరాజిల్లుతుందని, ఒక మతాన్ని ఇంకోమతం వారిని పరస్పరం ఆదరించుకుంటూ పండుగలు జరుపుకునే సంస్కృతి మన వనపర్తి జిల్లాలో ఉందని, అన్ని మతాల సారం ఒక్కటేనని తెలిపారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఇతర మతస్తులను గౌరవిస్తూ తమ పండుగలు శాంతి యుతంగా జరుపుకోవాలని, ఇలాంటి సమయాల్లో ప్రజలు తమ ఐక్యతను చాటుకోవాలని వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ తెలిపారు. చత్రపతి శివాజీ మహారాజ్ శోభాయాత్రను జిల్లా ప్రజలంత శాంతియుతంగా జరుపుకోవాలని పోలీసులు అవసరం అనుకున్న ప్రదేశాల్లో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ, ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం కలగకుండా చూస్తామని అందుకు ప్రజలంతా పోలీసువారికి పూర్తి సహకారం అందించాలని తెలిపారు. ఊరేగింపులో భాగంగా సాంప్రదాయ, జానపద నృత్య ప్రదర్శనలు జరుపుకోవచ్చునన్నారు. సన్నాహక కార్యక్రమాలు సంస్కృతీ సాంప్రదాయ బద్ధంగా ఉండాలని ఎవ్వరి మనోభావాలకు వ్యతిరేకంగా ఇబ్బంది కలిగేవిధంగా ప్రవర్తించకూడదని సూచించారు. ధ్వని కాలుష్యాన్ని పెంచే అనారోగ్య కారకమైన డిజే సౌండ్ సిస్టమ్స్‌ను ఉపయోగించకూడదని ఎస్పీ తెలిపారు. శోభ యాత్ర సమయంలో అక్కడ అక్కడ ఏమైనా చిన్న సంఘటన జరుగుతాయని తమ దృష్టికి వస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి జిల్లా హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు, అరుణ్ కుమార్ గౌడ్, వనపర్తి జిల్లాలోని కొత్తకోట, ఆత్మకూర్, పెబ్బేర్, శ్రీరంగాపూర్ హిందూ వాహిని మండల అధ్యక్షులు, హిందు వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రావుల గిరిధర్

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ మూడేలు మాచేశ్వరి సీతమ్మ దేవత తృతీయ వార్షికోత్సవ వేడుకలు


ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని కైలాసం గుట్ట వద్ద పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీ శ్రీ మడేలు మాచేశ్వర సీతమ్మ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం బిజెపి నేత జాతీయ బీసీ మాజీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పాల్గొని శివపార్వతుల కళ్యాణోత్స వంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేసినందుకు రజక సంఘం నాయకులను అభినందించారు. బీజేపీ నాయకులు రజకసంఘం నాయకులతో కలిసి ప్రత్యేక పూజా,అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు ఆచారిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, పట్టణ అధ్యక్షుడు బేటీదేవ్, నరేష్ చారి, విజయ్, పర్వతాలు, రజక సంఘం నాయకులు శ్రీనివాస్, అంజయ్య, మడేల్, బాలు, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు దీక్షకు తరలిన బిఆర్ఎస్ నాయకులు



**వెల్దండ, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమనగల్లు మున్సిపాలిటీలో మంగళవారం నిర్వహించిన రైతు దీక్ష సభకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ విచ్చేసిన సభకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లారు. తరలి వెళ్లిన వారిలో మాజీ ఎంపీపీ పుట్టారాం రెడ్డి, వెంకటయ్య గౌడ్, చంద్ర మోహన్‌రెడ్డి, చల్లా మధుసూదన్‌రెడ్డి, జంగిలినిరంజన్, లింగం ముదిరాజ్,జంగిలిఆనంద్, హనుమంతునాయక్, పిల్లి దేవేందర్, కొండల్ యాదవ్, ప్రసాద్, శీనుగౌడ్, రవి, ప్రవీణ్, సత్యం తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**వెల్దండ, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:** వెల్దండ మండలం లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ షబ్బీర్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ యువ నాయకుడు బాధగౌని అల్లాజి గౌడ్ సమకూర్చిన 5000 రూపాయలను, నాయకులు మల్లెపకుల సోమయ్య, వడ్లకొండ మల్లయ్య, జావేద్, అల్లాజి,మృతుడి భార్యఖతిజా బేగానికి అందజేశారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ మృతుని కుటుంబానికి అండగా ఉంటామని అధైర్య పడవద్దన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు యాసిన్,రఫీ, షరీఫ్,పచ్చిపాలరమేష్, జోగుదేవయ్య, మల్లెపాకుల నందయ్య, వడ్లకొండ రవి యాదవ్, పబ్బు నిరంజన్ గౌడ్, పబ్బు నారయ్య గౌడ్, మల్లెపాకుల శేఖర్, మల్లెపాకుల అనిల్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో టీబీ నిర్ధారణ పరీక్షలు

**చిన్న చింతకుంట, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, జిల్లా వైద్యాధికారి డా.కృష్ణ, జిల్లా టిబి నిర్ధారణ అధికారి మల్లికార్జున్ ఆదేశానుసారం మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి రాహుల్ ఆధ్వర్యంలో టీబీ రోగులకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. రోగులకు క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.ఈ క్యాంపులో 84మందికి పాల్గొనగావారికి పరీక్షలు నిర్వహించారు.54 మంది రోగులకు ఎక్స్‌రే చేశారు. 17 మంది రోగులకు శాంపిల్స్ తీసుకోవడం జరిగిందని వైద్యాధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్‌టిఎల్ఎస్ బాలరాజ్, సత్యనారాయణ, ఎస్‌టి ఎస్ .విజయకుమారి, ఏఎన్ఎంపద్మావతితో పాటు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


టీబీ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

## సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

### ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యం : కల్మకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్

**కల్వకుర్తి, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:** వార్డు ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యమని కల్మకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్‌లో నూతనంగా రూ.18 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు వార్డు మాజీ కౌన్సిలర్ నీరుకంటి మంజుల రాఘవేందర్‌గౌడ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాటాడుతూ వార్డులోని ప్రజలకు సీసీ రోడ్డు నిర్మాణం వల్ల అంతర్గత రవాణా మెరుగవుతుందని వారు పేర్కొన్నారు. వార్డు మాజీ కౌన్సిలర్ మంజుల రాఘవేంర్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ జనరల్ ఫండ్స్ నుంచి 18 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని వారు పేర్కొన్నారు.


భూమి పూజ చేస్తున్న దృశ్యం

కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, డిసిసి కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పుస్తకాల రాహుల్, కౌన్సిలర్ బాలునాయక్, జిబి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

## చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

◆ తహసీల్దార్ ప్రమీల

**ఉప్పునుంతల, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:** వెట్టి చాకిరి విముక్తికి, మానవులను అక్రమంగా తరలింపు చేయకుండా ప్రభుత్వాలు, న్యాయ స్థానాలు చట్టాలు అమలు పరుస్తున్నాయని, చట్టాలకు వ్యతిరేకంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని తహసీల్దార్ ప్రమీల హెచ్చరించారు.మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు మానవ అక్రమ రవాణా నివారణపై ఉమెన్స్ సేఫ్టీ రింగ్ అండ్ లేబర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ రూపొంచిన గోడ పత్రికను తహసీల్దార్ ప్రమీల చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రమీల మాట్లాడుతూ గ్రామాలలో వెట్టి చాకిరి, ఇతర పనుల కోసం మనసులను ఉపయోగిస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయని, మానవ అక్రమ రవాణా చట్ట వ్యతిరేకమని న్యాయస్థానాలు ఎన్నో నిబంధనలు కలిగిన చట్టాలను అమలు చేశారని, చట్టాలను ఉల్లంఘిస్తే తీవ్రమైన చర్యలు ఉంటాయని ఆమె


తహసీల్దార్ చేతుల మీదుగా గోడ పత్రిక విడుదల చేసిన దృశ్యం

హెచ్చరించారు. గోడ పత్రిక విడుదల చేసిన వారిలో తహసీల్దార్ ప్రమీల, ఆర్ ఐ సుజాత, నేషనల్ ఆదివాసి పాలిచారిటీ కౌన్సిల్ లీగల్ అడ్వైజర్ విజయ రాజు, పీపుల్స్ యూనియన్ ఫర్ లిబర్టీ అండ్ జస్టిస్ వైస్ ప్రెసిడెంట్ సి హెచ్ భూపతి, ఎఫ్ ఎస్ డి సంస్థ ప్రతినిధులు కె.మహేష్, ఎం.వెంకటరాజు, బి.మహేష్, జయ ప్రకాష్, రోజు సంస్థ ప్రతినిధి అంజి, స్థానిక రెవెన్యూ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ బాల్ రాం, జూనియర్ అసిస్టెంట్ రమణమ్మ, స్వప్న, సిరియాళ, ఆదిత్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూములు లాక్కుంటే సహించేది లేదు

◆ **మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. నరసింహగౌడ్**

**మక్తల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా మక్తల్, ఊట్కూరు మండలాల్లోని పలు గ్రామాల్లో రైతుల నుంచి పచ్చని పంటలు పండే భూములను ప్రభుత్వం బలవంతంగా లాక్కునే ప్రయత్నం చేస్తున్నదని, రైతులను గ్రామాల్లో నిర్బంధించి అధికారులు తమ ఇష్టానుసారంగా సర్వే చేస్తున్నారని, దీన్ని ఎంత మాత్రం సహించేది లేదని మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహగౌడ్ అన్నారు. మక్తల్ పట్టణంలో మంగళవారం ఆయా గ్రామాల రైతులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మక్తల్ మండలంలోని కాట్రేవ్ పల్లి,ఎర్నాగన్ పల్లి, మంతన్‌గోడ్, కాచ్‌వార్, టేకుల పల్లి గ్రామాల్లో గత కొన్ని రోజులుగా రెవిన్యూ అధికారులు పోలీస్ పహారా మధ్య సర్వే చేపట్టడం అన్యాయమన్నారు. పచ్చని పంటలు పండే విలువైన భూములకు అరకొర పరిహారం అందించి ప్రభుత్వం దౌర్జన్యంగా లాక్కునే ప్రయత్నం చేస్తుందన్నారు. దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో పడి


మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

పోయారని ఆయన అన్నారు.గ్రావిటీ కెనాల్ ద్వారా కాకుండా ఓపెన్ కెనాల్ ద్వారా మాత్రమే నీటిని తీసుకెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుల పక్షాన రాజీలేని పోరాటం చేస్తామన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, మక్తల్ పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతు, రైతులు రామ కృష్ణారెడ్డి, సుదర్శన్ గౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, శ్రావణ్ కుమార్, నరసింహులు, కుర్వ మల్లేష్, మాజీ కౌన్సిలర్లు మొగులప్ప, జగల్లి రాములు,నాయకులు అశోక్ గౌడ్, రఘు, పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు బాసటగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు

**నవాబుపేట, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:** నిరుపేద కుటుంబాలకు బాసటగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు నిలుస్తున్నాయని కొండాపూర్ కాంగ్రెస్ నాయకులు అన్నారు.మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామానికి చెందిన ఎర్రోళ్ల విమలమ్మ కుమారుడు రంగారెడ్డి గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కుటుంబానికి ఆసరాగా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ నుండీ రూ.60 వేల చెక్కును అందజేయడం జరిగింది. రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం బాధితుని కుటుంబ సభ్యులకు చికిత్సకు సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలకు ఆపన్న హస్తంగా కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడానికి సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పేదప్రజలకు ఎల్లప్పుడూ అండగాఉండి ఆదుకుంటుందని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తెలియజేశారు.సీఎంఆర్ఎఫ్ చెక్కులు రావడానికికృషిచేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి మండల నాయకులకు గ్రామ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం రెడ్డి మాదవులు విజయ్ రాజు కేశవులు మల్లేష్ పాల్గొన్నారు.


సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న దృశ్యం

## ముంపు ప్రాంతాలు, నాలాల పనులకు మోక్షం

◆జడ్చర్ల మున్సిపాలిటీకి రూ.14 కోట్లు

◆పలు కాలనీల్లో పర్యటించిన ఇంజనీరింగ్ అధికారులు

**జడ్చర్ల, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీలో వర్షపు నీటి వల్ల ముంపుకు గురవుతున్న కాలనీలు, ముంపు ప్రాంతాలను, నాలాలను మున్సిపాలిటీ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ భాస్కర్ రెడ్డి అధికారుల బృందం పరిశీలించారు. బాదేపల్లి పద్మావతి కాలనీ, నల్లకుంట, వెంకటరమణ థియేటర్ నుండి 4వ వార్డు శ్రీ వేంకటేశ్వర కాలనీ, మాధవరావు కాంపౌండ్ ఏరియాలో పర్యటించారు. జడ్చర్ల మున్సిపాలిటీలో 14 కోట్లతో చేపట్టే పనులకు, ప్రపోజల్, డిపిఆర్ తయారు అయ్యిందని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అప్రూవల్ తో ఈ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఈఈ విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. వర్షాకాలంలో అధిక వర్షాలు వచ్చినపుడు 4వవార్డు శ్రీ వేంకటేశ్వరకాలనీ, సిగ్నల్‌గడ్డరోడ్డు, మాధవ రావు కాంపౌండ్‌లో ముంపునకు గురి అయ్యే ప్రాంతాలను 4వవార్డు కాంగ్రెస్ నాయకులు పెద్ది బాలకృష్ణ అధికారులకు చూయించి వివరించారు. వర్షాకాలంలో వచ్చే స్టాం వాటర్ నిలవకుండా ముఖ్యంగా సిగ్నల్ గడ్డ రోడ్డు అమర్ కృష్ణ లాడ్జ్ వద్ద నీళ్లు నిలువకుండ పట్టణంలో దాదాపు 3 కి.మి పొడవు ,12 ఫీట్ల వెడల్పుతో డ్రైన్లు,నాల్లాలు నిర్మించనున్నట్లుఅధికారులు తెలిపారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ డిఇ మల్లేష్, జడ్చర్ల ఏఈ వినోద్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వలసల తగ్గింపు.. వలసదారులకు మద్దతు అందించేందుకు ముందుకొచ్చిన స్వచ్ఛంద సంస్థలు

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాలో వలసల తగ్గింపు బాధిత వలసదారులకు మద్దతు అందించేందుకు మైగ్రేషన్ మల్టీ పార్ట్‌నర్ ట్రస్ట్ ఫండ్( ఎంఎంపిటిఎఫ్) సహాయంతో చేపట్టబోయే కార్యక్రమంపై సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షత వహించగా, ఎఫ్ఏఓ (ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్) ఐఓడబ్ల్యు (ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్) ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్ట్ కింద నారాయణపేట జిల్లా కోస్గిమండలంలోని చంద్రవంచ, ముశ్రిఫాగ్రామాలు, గుండుమల్ మండలంలోని ముదిరెడ్డిపల్లి, అప్పాయిపల్లి గ్రామాలు ఎంపిక చేయబడ్డాయి. ఎఫ్ఏఓ , ఐఓఎం సంస్థలు నిర్వహించిన ప్రాథమిక సర్వే ఆధారంగా ఈ గ్రామాల్లో అధిక సంఖ్యలో వలసదారులు ఉన్నట్లు గుర్తించబడింది. ముఖ్యంగా మహిళల పై ఆధారపడిన కుటుంబాలను ప్రోత్సహించేందుకు, వలస వెళ్లి తిరిగివచ్చిన వలసదారులకు జీవనోపాధిగామేకలయూనిట్లు పంపిణీ చేయాలని నిర్ణయించబడింది. ఈ ప్రాజెక్ట్ అమలులో వ్యవసాయం, పశువైద్యం, కార్మిక శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ వంటి విభాగాల నుండి అవసరమైన సూచనలు తీసుకోబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రాజెక్ట్ విజయవంతంగా అమలుకు అవసరమైన అన్ని పరిపాలనా సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో ఎఫ్ఏఓ నుండి శాలిని, ఐఓఎం నుండి అమిత్, జిల్లా వ్యవసాయ అధికారి(డిఏఓ) జాన్ సుధాకర్, పశువైద్య అధికారులు,కోస్గి, గుండుమల్ మండల వ్యవసాయ అధికారులు, జిల్లా కార్మిక అధికారి, జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి, వసన్ ఎన్‌జిఓ,సిఎస్‌పి ఎన్‌జిఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అనర్హులు..92 మంది

**(మొదటి పేజీ తరువాయి)**

పరిధిలోని మౌలాలి గుట్ట వద్ద 98 మందిని అనర్హులుగా గుర్తించారు.

**ఎవరీ 98 మంది? :** మహబూబ్‌నగర్ అర్బన్ మండలంలోని ఎనుకొండ శివారులో మౌలాలి గుట్ట వద్ద సర్వేనెంబర్ 380లో బహుళ అంతస్తుల నిర్మాణంలో భాగంగా 588 రెండు పడకల గదులను నిర్మించారు. అయితే ప్రభుత్వ ఉత్తర్వుల నిబంధనల మేరకు 4, 10, 12లో పొందుపరిచిన నిబంధనలకు విరుద్ధంగా ఇండ్ల కేటాయింపు జరిగిందన్న ఫిర్యాదుల మేరకు అధికారులువిచారణ చేపట్టారు. విచారణలో 98 మందిని అనర్హులుగా గుర్తించారు. వీరులో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షన్ దారులు, మహబూబ్‌గర్ పట్టణానికి చందని వారు, స్థానికేతరులు, ఆస్తిపరులు, వివిధ వ్యాపార ఆదాయ వనరులుఉన్నవారు, పేదరికరేఖకు ఎగువన ఉన్నవారికి (ఏపీఎల్) ఇండ్లు కేటాయించారంటూ వివిధ పత్రికల్లో సోషల్ మీడియాలో వచ్చిన వార్తల ఆధారంగా కలెక్టర్ విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. క్రమంలో విచారణకు వెళ్లిన సమయంలో 98 మంది అందుబాటులో లేని కారణంగా అర్హులుగా గుర్తిస్తూ జాబితాను తయారుచేసి మహబూబ్నగర్ అర్బన్ తాసిల్దార్ మున్సిపాలిటీ కార్యాలయాల్లో నోటీస్ బోర్డ్ పై ఉంచారు.

**వారం రోజులు గడువు:** మోలాలి గుట్ట వద్ద అనర్హులుగా గుర్తించిన 98 మంది తమ పూర్తి వివరాలు ఆధారాలతో మహబూబ్నగర్ అర్బన్ తాసిల్దార్ లేదా మున్సిపల్ కార్యాలయాలలో సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు.98 మంది జాబితాలో ఎవరైనా అర్హులుగా ఉండి ఉంటే వారం రోజుల్లో తమ పూర్తి ఆధారాలతో సంప్రదించాలని మరో అవకాశం కల్పించారు.

## వ్యక్తిని చితకబాదిన మద్దూర్ ఎస్సై

### - పోలీస్ స్టేషన్ ఎదుట బాధితుల ధర్నా



రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహిస్తున్న బాధిత కుటుంబ సభ్యులు

**మద్దూర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన కావలి ఎల్లప్ప(42) తండ్రి తిమ్మప్ప అనే వ్యక్తిని సోమవారం కారణం లేకుండా పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి ఎస్సై ఎర్రళ్ళ విజయ్ కుమార్ చితకబాదినట్టు బాధితుడు పోలీస్ స్టేషన్ ముందు రోడ్డు పై కూర్చుని తన కుటుంబ సభ్యులతో కలిసి ధర్నాకు దిగాడు. వివరాల్లోకి వెళ్తే.. కావలి ఎల్లప్ప తండ్రి తిమ్మప్ప అనే వ్యక్తికి అల్లీపూర్ గ్రామంలో నిత్యం కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవారు. ఎల్లప్ప భార్య నాలుగు నెలల క్రితమే మరణించగా, కుటుంబ పోషణ కోసం తనతో పాటు తన తల్లి భీమమ్మ అదే గ్రామంలో ఉన్న పాఠశాలలో గత వివిధ పనులు చేస్తూ (స్కావెంజర్) కుటుంబ పోషణకు సహకరించేది. గత 3 నెలలుగా తల్లి భీమమ్మకు జీతం రావడంతో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కావాలి ఎల్లప్పకు సమాచారం ఇచ్చి చెక్కును అందజేశారు. పాఠశాల నియమం ప్రకారం ఆ చెక్కుపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడితో పాటు చైర్మన్ వెంకటమ్మ సంతకం అవసరం. ఇదే అంశంపై పదేపదే చర్చించగా వెంకటమ్మ మాట్లాడుతూ అల్లిపూర్ మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి నీకు చెక్కుపై సంతకం చేయవద్దని తెలిపినట్టు సమాచారం ఇవ్వడంతో ఇదే అంశంపై ఎల్లప్ప ఉపాధ్యాయులతోపాటు అందరి సమక్షంలో పాఠశాల చైర్మన్ వెంకటమ్మను అడిగాడు. అల్లిపూర్ మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి అధికార పార్టీలో కీలకంగా కొనసాగుతున్నారు. నూతనంగా ఏర్పడ్డ కొత్తపల్లి మండలంలో తను చెప్పిందే వేదంగా భావిస్తూ సామాన్య వ్యక్తులపై తన రాజకీయ బలాన్ని చూపిస్తున్నాడని బాధితుడు ఎల్లప్ప ఆలోచిస్తూ రమేష్ రెడ్డి ఎస్ఐ విజయ్ కుమార్‌కు ఫోన్ చేశాడు. దీంతో కొత్తపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న తనను కానిస్టేబుళ్లు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మద్దూరు పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి ఉంచగా ఎస్సై విజయ్ కుమార్ దురుసుగా ప్రవర్తిస్తూ విచక్షణారహితంగా కొట్టినట్టు బాధితుడు ఆరోపించారు. మద్దూర్ పోలీస్ స్టేషన్‌లో తనను కొట్టిన తర్వాత కోస్గి సిఐ సైదులు ముందు బండ బూతులు తిడుతూ అనంతరం పక్క రూములోకి తీసుకెళ్లి విచక్షణారహితంగా కొట్టడం జరిగిందని అలాగే తనను మద్దూర్ పోలీస్ స్టేషన్ నుండి కోస్గి పోలీస్ స్టేషన్‌కు ఎందుకు తరలించారని మీడియా ముందు లబోదిబోమన్నారు. సోమవారం ఎల్లప్పను మద్దూర్, కోస్గి పోలీస్ స్టేషన్‌లో కొట్టిన తర్వాత సుమారు రాత్రి 7:30 నిమిషాలకు వదలడం జరిగిందని, తనను ఏ కారణం చేత ఎస్సై, పోలీసులు ఈ విధంగా చిత్రహింసలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్లప్ప కుటుంబానికి బిజెపి, బిఆర్ఎస్ నాయకులు మద్దతు పలుకుతూ క్రమశిక్షణ రహితంగా ప్రవర్తించిన ఎస్సై విజయ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వెంకటయ్య, సాయిలు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, అధ్యక్షులు గోపాల్, మధుసూదన్ రెడ్డి, నెల్లి రాములు, భూనీడు సాయిలు, మల్లేష్ యాదవ్,ఆయా గ్రామాల ప్రజలు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎస్సైపై చర్య తీసుకోవాలని వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

## ప్రభుత్వ లక్ష్యాలను కట్టుదిట్టంగా అమలు చేయాలి

■ వీసీలో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి, శాంతి కుమారి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ సంతోష్, జిల్లా అధికారులు

**గద్వాల, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:** ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ప్రభుత్వ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌నుంచి పాల్గొన్నారు. త్రాగు నీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు, డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధ్రువీకరణ, రైతు భరోసా పథకాల అమలుపై ముఖ్య కార్యదర్శి సుదీర్ఘంగా చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, ఆసుపత్రులు,పరిశ్రమలకు నిరంతరాయవిద్యుత్ సరఫరాకొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉన్నందున ఎక్కడ ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని ఆమె పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా అంశంలో స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సి.ఎస్ కలెక్టర్లకు సూచించారు. మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగు నీటి స్కీం, ఇతర త్రాగు నీటి స్కీంలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా ప్రత్యేకంగా పరిరక్షించాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని సబ్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సి ఎస్ అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా పథకం అమలుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఇప్పటి వరకు 3 ఎకరాల వరకు రైతులకు ఎకరానికి 12 వేలరూపాయలు చొప్పున పెట్టుబడి సహాయం అందిందని, 63 పట్టాదారులు సహాయం పొందారని అన్నారు. రైతు భరోసా పోర్టర్ లో మిగిలిన వ్యవసాయ భూముల నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్లు 5 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. రైతు భరోసా పై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆయా మండలాల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించి వాటిని పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు.యాసంగి పంటకు అవసరమైన ఎరువులు సంపూర్ణంగా అందుబాటులో ఉండేవిధంగా కలెక్టర్లు పర్యవేక్షించాలని అన్నారు. యాసంగి సాగుకు అవసరమైన నీటి సరఫరాపై ఆన్, ఆఫ్ విధానంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం సాగు నీరు రైతులకు అందాలని, ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవాలని అన్నారు.వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాపై ఆమె మాట్లాడుతూ, రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు ఎట్టి పరిస్థితుల్లో రావద్దని అన్నారు. మిషన్ భగీరథ గ్రిడ్ నీటి సరఫరా కోసం సోర్స్ వద్ద అవసరమైన నీటి నిల్వలు ఉండేలా నీటి పారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇబ్బందులు ఉన్న గ్రామాలలో మిషన్ భగీరథ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. పాత హ్యాండ్ పంపులు మోటార్లను వినియోగించుకొని నీటి సరఫరా అందించారన్నారు.రేషన్ కార్డు వెరిఫికేషన్ వేగవంతంగా పూర్తి చేయాలని ప్రజా పాలన అర్జీలు, గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలించి రేషన్ కార్డులు జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మరొకసారి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని,ఆ దిశగా ప్రజలకుఅవగాహన కల్పించాలని సిఎస్ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని సిఎస్ తెలిపారు. జిల్లాలలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలో సంక్షేమ హాస్టల్స్, కస్తూర్బా గాంధీ విద్యాలయాలను నిరంతరం తనిఖీ చేస్తూ అక్కడ విద్యార్థులకు అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.రెసిడెన్షియల్ పాఠశాలలోతనిఖీలలో ఎదురయ్యే అనుభవాల పై నివేదిక అందించాలని సి ఎస్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌సంతోష్ మాట్లాడుతూ,జిల్లాలోని అన్ని హ్యాబిటేషన్లకు మిషన్ భగీరథ, అమృత పథకం ద్వారా మున్సిపల్ పరిధిలో నీటి సరఫరాకు జిల్లాలోఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలలో భాగంగా పాత చేతి పంపులు, మోటార్లను బాగు చేయించి నీటి సరఫరాలో అంతరాయం కలగకుండా చూస్తామన్నారు. రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో వెరిఫికేషన్ గావించి అర్హులైన లబ్ధిదారులకు కార్డుల పంపిణీకి తక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ ఈ తిరుపతి రావు, ఇరిగేషన్ ఈ ఈ రహీముద్దీన్, జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే నా బలం.. బలగం

● నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కుచుకుల్ల రాజేష్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి

**బిజినేపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే నా బలం బలగం..అని ఎమ్మెల్యే కుచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఎమ్మెల్యే కుచుకుల్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఒక్కో సైనికుడిలా పనిచేసి నా గెలుపునకు కృషి చేశారని, 30 ఏళ్ల తర్వాత నాగర్ కర్నూల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగిరింది అంటే అది కార్యకర్తల వల్లనే అన్నారు. గత ప్రభుత్వంలో మన నాయకులని, కార్యకర్తలని ఎన్ని ప్రలోభాలకు, ఇబ్బందులకి గురిచేసినా, కేసులు పెట్టిన ధైర్యంతో విశ్వాసంతో ముందుండి పార్టీని, తనను గెలిపించారని కృతజ్ఞతలు తెలిపారు.తనను గెలిపించిన ప్రతి ఒక్క కార్యకర్తకి ఆపదలో అండగా ఉంటానని వారి కుటుంబ బాగోగుల కోసం ఎల్లవేళలా పని చేస్తానని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసంనిధులు ఖర్చు చేస్తున్నామని, ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల ప్రజలోకి తీసుకెళ్లాలని వారికి అర్థం అయ్యే విధంగా చెప్పాలని కోరారు. ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నడు లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాసంక్షేమం కోసం నిధులు ఖర్చు చేస్తున్నారని చెప్పారు. రైతు రుణమాఫీలో భాగంగా ఒక్క బిజినపల్లి మండలానికి రూ. 60 కోట్ల రుణమాఫీ చేయడం జరిగింది అని గుర్తు చేశారు. రాబోయే సర్పంచ్,స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నందున ప్రతి ఒక్కరూ కూడా గ్రామాలలో సమన్వయంతో పని చేసి గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసి కాంగ్రెస్ కార్యకర్తల బలం ఏంటో చూపాలని కోరారు. సమావేశంలో నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమణ రావు, ఆర్టీఏ జిల్లా మెంబర్ గోపాల్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి

● వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:** వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో అన్ని గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా అన్ని పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్ని జిల్లాల కలెక్టర్లతో తాగునీరు, నిరంతర విద్యుత్ సహా వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా శాంతి కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తుగా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆయా జిల్లాల్లో ఉన్న నీటి వనరులను వేసవికి సిద్ధం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా, అంతరాయం లేకుండా విద్యుత్ అందించేందుకు కూడా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు ఆమె సూచించారు.రబీ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని రైతులకు కావలసిన యూరియా అందుబాటులో ఉందో లేదో చెక్ చేసుకోవాలని చెప్పారు. రేషన్ కార్డులకు సంబంధించి ప్రజా పాలన గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను డేటా ఎంట్రీ పూర్తి చేయాలని చెప్పారు. ఇక ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో రెగ్యులర్‌గా విజిట్ చేయాలని, విద్యార్థులకు ఆహారంలో గాని, ఇంకా ఇతర ఏవైనా సమస్యలు ఉంటే వాటిని ఎప్పటికప్పుడు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాలు మున్సిపాలిటీలలో నీటి వనరులను అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. బోర్ వెల్ మరమ్మతులు, మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు తాగునీటిని సరఫరా చేయడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్ సమస్యలపై ప్రజలకు అందుబాటులో 1912 హెల్ప్ లైన్ జిల్లాలో విద్యుత్ సరఫరాలో ఆటంకం లేకుండా నిరంతర విద్యుత్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని, విద్యుత్ సరఫరాకు సంబంధించి ఎప్పటికప్పుడు ప్రతిరోజూ నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ఎవరైనా విద్యుత్ సమస్యలు ఎదుర్కొంటే 1912 హెల్ప్ లైన్ కు కాల్ చేసి తమ సమస్యలు తెలుపగలరని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రైతులకు సరిపడు యూరియా బస్తాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారికి సూచించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ యాదయ్య, మిషన్ భగీరథ ఈ ఈ మేఘారెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ రాజశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందునాయక్, నీటిపారుదల శాఖ ఎస్ ఈ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ

● జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్



కేక్ కట్ చేస్తున్న కలెక్టర్, ఎస్పీ

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని గాయత్రి నగర్ కాలనిలో జిల్లాలోని బాధిత మహిళలు లేదా బాలికలకు వైద్యం, కౌన్సిలింగ్, అన్ని రకాల సేవలు అందించడంతో పాటు వారికీ పోలీస్ అండగా ఉంటుందనే మనోధైర్యం కల్పించడం కోసం ఏర్పాటు చేసిన భరోసా సెంటర్‌ను ప్రారంభించి సంవత్సరా కాలం పూర్తి అవుతున్న సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో కలిసి హాజరైయ్యారు. వారికి భరోసా సెంటర్ పనితీరు గురించి వివరించి సంవత్సర కాలంలో భరోసా సెంటర్లో మొత్తం71 కేసులు నమోదు కాగా ఫోక్సో గ్రేవ్ 51, నాన్ గ్రేవ్09, రేప్ కేసులు11 నమోదు చేసి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ,కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కట్‌చేసి భరోసా సెంటర్ టీమ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి కేకును అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలోని బాధిత మహిళలకు, అమ్మాయిలకు అండగా ఉంటూ వారికి నిరంతరం రక్షణ కల్పించాలని, బాధితులకు న్యాయపరమైన సూచనలు, కౌన్సిలింగ్ అందించి వీటితోపాటు భరోసా సెంటర్లు బాధితులకు నైపుణ్యాలను నేర్పించి వారికి సమాజంలో ఉన్నతంగా జీవించేలా దోహదపడేలా చూడాలని భరోసా సెంటర్ టీం సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలకు, బాలికలకు న్యాయం జరిగేలా చూడటం జరుగుతుంది అని భరోసా సహాయ కేంద్రాలు సమగ్రమైన సహాయాన్ని అందించడానికి మరియు ఆపదకు లోనైన వారికి పోలీస్ స్టేషన్లకు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించడానికి ఏర్పాటు చేయబడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో భరోసా డీఎస్పీ ఎన్ లింగయ్య, సిఐలు శివశంకర్, రామ్‌లాల్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ రషీద్, భరోసా సెంటర్ ఇంచార్జ్, ఎస్సై సునిత, కోఆర్డినేటర్ ప్రమీల, దేవి, డీసీపియూ తిరుపతయ్య, చైల్డ్ లైన్ నరసింహులు, సఖి సెంటర్ నుండి రమాదేవి, కవిత సిడబ్ల్యూసి నుండి కమల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు ప్రారంభమైన కొరటికల్ బిటి రోడ్డు పనులు

**ఉప్పునుంతల, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :** మండలంలోని కంసానిపల్లి శాండ్‌క్వారీ రోడ్ నుంచి కొరటికల్ వరకు పంచాయతీ రాజ్ కింద 2 కోట్ల 70 లక్షల వ్యయంతో 3 కిలోమీటర్ల వరకు బీటీ రోడ్డు పనులకు గత కొన్ని నెలల క్రితం అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా భూమి పూజ చేశారు. అప్పట్లో రోడ్డు మార్గం గుండా కంకర పరిచి నప్పటికీ బీటీ పర్చడంలో జాప్యం జరిగింది. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకుని ఉన్నతాధికారులతో మాట్లాడి బీటీ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని సదర్ కాంట్రాక్టర్ కు హుకుం జారీ చేశారు. మంగళవారం బీటీ రోడ్డు పనులు ప్రారంభించడంతో ఎట్టకేలకు ఈ ప్రాంత వాసుల కల నెరవేరింది.కొరటికల్ గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞ తలు చెబుతూ బీటీ గేజ్‌ను పెంచాలని కోరారు. బీటీ రోడ్డుపనుల్లో ఎలాంటిలోపాలు జరగకుండా నిబంధనల ప్రకారంపనులు చేపడతామని పిఆర్ ఏఇ మహేష్ పేర్కొన్నారు.

**కొరటికల్ గ్రామస్తులలో నెలకొన్న ఆందోళన:** ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న బీటీ రోడ్డు పనులు ప్రారంభించారు గాని సదర్ కాంట్రాక్టర్ మొక్కుబడిగా బీటీ రోడ్డు పనులు చేపట్టి చేతులు దులుపు కుంటారని, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేక దృష్టి సారించి బిటి గేజ్‌ను పెంచే విధంగా చొరవ తీసుకోవాలని గ్రామస్తులు ఏకరువు పెట్టుకుంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉప్పునుంతల నుంచి తాడూరుకు వేసిన బిటి రోడ్డు వేసిన నెలలోపే ఎగిరి పోయిందని అలా కాకుండా తమ గ్రామానికి నాణ్యమైన పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పనులు పూర్తయితే వరకు సదర్ కాంట్రాక్టర్లు అధికారులవద్ద, నాయకుల వద్ద ఎంతో అభిమానంతో పాటిస్తూ మొక్కుబడి పనులు చేపట్టి చేతులు దులుపు కుంటారని, తమ ప్రాంతాలకు చెందిన రైతుల గోడు అర్థం చేసుకొని వేస్తున్న రోడ్డునాణ్యత ప్రమాణాన్ని పెంచేవిధంగా చర్యలు తీసుకోవాలని కొరటికల్ గ్రామస్తులు కోరారు. పిఆర్ ఏఈ పర్యవేక్షణలో బి టి రోడ్ పనులు పంచాయతి రాజు నిధులతో చేపట్టిన బి టి రోడ్డు పనులను పంచాయతీ రాజ్ ఎఇ మహేష్ పర్యవేక్షణ చేస్తున్నారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకుబిటి రోడ్డు పనుల్లో ఎలాంటి నాణ్యత ప్రమాణాలు తగ్గించకుండా చర్యలు తీసుకుంటున్నామని పి ఆర్ ఏ ఈ మహేష్ తెలిపారు.

## నేడు విద్యుత్ ఉపకేంద్రాలకు విద్యుత్ అంతరాయం

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :** నారాయణపేట మండలం అప్పక్‌పల్లిలో132 కే.వి.ఉప విద్యుత్ కేంద్రానికి మద్దూర్ 132 కే.వి. నూతన లైన్ ఏర్పాటు చేస్తున్నందున బుధవారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సింగారం, కోటకొండ, చిన్న జట్రం , కోల్లం పల్లి, అప్పక్ పల్లి, ఉప విద్యుత్‌కేంద్రాలకు విద్యుత్‌సరఫరా ఉండదని నారాయణపేట రూరల్ ఏ.ఈ. సాయినాథ్ రెడ్డి తెలిపారు.కావున ఈ ఉపవిద్యుత్ కేంద్రాల కింద ఉన్న గ్రామా లకు విద్యుత్ సరఫరా ఉండదు. వ్యవసాయ రంగానికి, కమర్షి యల్ రంగాలకు విద్యుత్‌అంతరాయం ఉంటుంది కాబట్టి రైతులు, వ్యాపారస్తులు విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి

**మహ్మదాబాద్ ఫిబ్రవరి18 ప్రభాతవార్త:** మహ్మదాబాద్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలో ఉన్నటువంటి ఫర్టిలైజర్ షాపులను మండల వ్యవసాయ అధికారి నరేందర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధిక ధరలకు ఎరువులు అమ్మరాదు, గుళికలు తీసుకుంటేనే యూరియా ఇస్తామని ఎవరైనాడీలర్ అంటేఅతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే డీలర్ తన స్టాక్ బోర్డును ప్రతిరోజు సరిచూసుకోవాలి, స్టాక్ రిజిస్టర్లు ప్రతిరోజు రాసుకోవాలి లేదంటే డీలర్‌పై ఎరువుల చట్ట ప్రకారం కేసు నమోదు చేయబడతాయని డీలర్లను హెచ్చరించారు.

## నేలపై తెగిపడ్డా 11 కెవి విద్యుత్ వైర్ తృట్టిలో తప్పిన ప్రమాదం

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రం శివాజీ నగర్ బిసి కాలనీలోకి సమీపంలో వెళ్లిన 11 కెవి విద్యుత్ వైర్ తెగి నేలపై పడి మంటలు చెదిరాయి. కానీ విద్యుత్ వైర్ తెగిన ప్రాంతంలో ఎల్లప్పుడూ గేదెలు, ఎద్దులు, మనుషులు, తిరిగే ప్రాంతం అదృష్టవశత్తూ ఎవరికి ఏ ప్రమాదం జరుగకపోవడంతో ఆ ప్రాంత వాసులు రైతులు ఊపిరి పీల్చుకున్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై గ్రామ రైతులు మండిపడుతున్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు తక్షణమే స్పందించాలని రైతులు కాలనీవాసులు కోరుతున్నారు.